DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 14-03-2026

## మురుగు కంపులో టీచర్స్ కాలనీ!!

- మూడు దశాబ్దాల నరక యాతన
- అక్షరాస్యుల అడ్రస్‌లో అపరిశుభ్రత
- మారిన ప్రభుత్వాలు.. మారని తలరాతలు
- దోమల దండయాత్ర - రోగాలమయంగా కాలనీ
- విషపురుగుల నీడలో నిత్య భయం
- ప్రజా పాలనపైనే ఆఖరి ఆశ



3




# సింగరేణి సెక్యూరిటీ కార్మికుల ఆర్తనాదం!!

### కొత్త టెండర్ల పేరుతో ఉపాధికి ఉరి

- నిబంధనల వేధింపులు.... వేతన కోత
- పదేళ్ల సేవలకు పాతరేస్తారా?
- సింగరేణిని కాపాడుతున్న గార్డుల కన్నీటి గాథ
- అనుభవానికా.. అంగబలానికా ప్రాధాన్యత?
- ఇరవై ఏళ్లుగా పనిచేసిన వారికి మళ్లీ 'రన్నింగ్' పరీక్షలా...."నాన్ సెన్స్"

4

20 ఏళ్లుగా ఎండనక, వాననక ప్రాణాలకు తెగించి సింగరేణి ఆస్తులను కాపాడిన ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికుల బతుకులు ఇప్పుడు రోడ్డున పడ్డాయి. కొత్త టెండర్ల ప్రక్రియలో యాజమాన్యం విధిస్తున్న అహేతుక నిబంధనలు వేలాది కుటుంబాల్లో చీకట్లు నింపుతున్నాయి. ముఖ్యంగా భూపాలపల్లి, మందమర్రి, రామగుండం-3 ఏరియాల్లో పాత కార్మికులను తొలగించి, కొత్త నియామకాల పేరుతో శారీరక పరీక్షలు (రన్నింగ్, హైట్, వెయిట్) నిర్వహించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- యువతకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపు
- రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

6



## నేడు పది పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్లు..!!

- మేడారం,ఇందిరా నగర్ పరీక్షా కేంద్రాలను ఎం ఈ ఓ తనిఖీ..
- కేంద్రాల నిర్వహకులు,డ్యూటీ లు పడి న ఉపాధ్యాయులకు సూచనలు

12







# మురుగు కంపులో టీచర్స్ కాలనీ!!

- మూడు దశాబ్దాల నరకయాతన
- అక్షరాస్యుల అడ్రస్‌లో అపరిశుభ్రత
- మారిన ప్రభుత్వాలు.. మారని తలరాతలు
- దోమల దండయాత్ర - రోగాలమయంగా కాలనీ
- విషపురుగుల నీడలో నిత్య భయం
- ప్రజా పాలనపైనే ఆఖరి ఆశ
- డిమాండ్ ఒక్కటే అండర్ డ్రైనేజీ + బీటీ రోడ్

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):**
రామగుండం నగరంలో విద్యావంతులు, మేధావులు నివసించే టీచర్స్ కాలనీ ఇప్పుడు మురుగు కూపంగా మారి అక్షరాలా నరకాన్ని తలపిస్తోంది. గత 30 ఏళ్లుగా ఇక్కడి నివాసితులు మురుగు నీటి గబ్బు సమస్యతో సహవాసం చేస్తుండటం గమనార్హం. పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా తమ బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదని, ఓట్ల సమయంలో హామీలు ఇచ్చే నేతలు గెలిచాక కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సరైన ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరంతా నిలిచి, మురికికుంటగా మారిన పరిస్థితి నెలకొంది. ఈ మురుగు నీటి నిల్వల వల్ల దోమలు స్వైరవిహారం చేస్తూ డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్నాయి. కేవలం దోమలే కాకుండా, మురుగు కుంటల్లో విషపురుగులు, పాములు చేరుతుండటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడపాల్సి వస్తోందని గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చితికిపోతున్నాయి. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారై, ఇళ్లలోకి మురుగు నీరు చేరుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించి, దానిపై నాణ్యమైన రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత "ప్రజా పాలన"లోనైనా తమకు ఈ గబ్బు సమస్య నుండి విముక్తి లభిస్తుందని, కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్, ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



**శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా**

రామగుండం మేయర్ మహంకాళి స్వామి రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి శుక్రవారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 49వ డివిజన్ టీచర్స్ కాలనీలో పర్యటించి, దశాబ్దాలుగా నెలకొన్న మురుగు సమస్యను స్వయంగా పరిశీలించారు. స్థానికుల కష్టాలను గుర్తించిన మేయర్, తక్షణమే స్పందించి మురుగు నీరు నిలిచిన ప్రాంతాల్లో తాత్కాలికంగా నీటి మళ్లింపు చర్యలు చేపట్టి సమస్య తీవ్రతను తగ్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......గత 30 ఏళ్లుగా కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని, త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన రోడ్ల నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యమని, టీచర్స్ కాలనీ సమస్యను యుద్ధ ప్రాతిపదికన శాశ్వతంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**కార్పొరేటర్ సాగి సంతోష్ రావు హామీ**

టీచర్స్ కాలనీలో దశాబ్దాలుగా నెలకొన్న మురుగు సమస్య పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యతని 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు స్పష్టం చేశారు. ఇక్కడి నివాసితులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. మురుగు నీరు నిలవకుండా తాత్కాలికంగా చేపట్టిన పనులను స్వయంగా పర్యవేక్షించిన సంతోష్ రావు, శాశ్వత అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి సహకారంతో కాలనీ రూపురేఖలు మారుస్తానని, ప్రజలారోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ గబ్బు సమస్యకు త్వరలోనే చరమగీతం పాడుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ లతో పాటు డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్, టి పి ఎస్ నవీన్ , వార్డు అధికారులు , సానిటరీ ఇన్స్పెక్టర్లు , జవాన్లు , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అపాయంలో ఒక నిండు ప్రాణం!!

- 18 ఏళ్ల యువకునికి ప్రాణాంతక వ్యాధి
- "ఇంటెస్టినల్ పర్ఫొరేషన్"తో పోరాడుతున్న వైభవ్
- నిరుపేదకు పుట్టెడు కష్టం
- రోగి చికిత్స కోసం చేయూతనివ్వండి
- దాతలను వేడుకుంటున్న దయనీయ స్థితిలో కుటుంబం
- చిరు సాయం - ఒకరి జీవితానికి వరం



**ఖమ్మం, మార్చి13 (డీడీ9 వార్త):**
ఖమ్మం జిల్లాకు చెందిన 18 ఏళ్ల యువకుడు ఎస్. వైభవ్ ప్రస్తుతం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడు. 'ఇంటెస్టినల్ పర్ఫొరేషన్' (ప్రేగులకు రంధ్రం పడటం) అనే ప్రాణాంతక సమస్యతో పోరాడుతున్న వైభవ్, ప్రస్తుతం ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. వైద్యుల అంచనా ప్రకారం ఈ శస్త్రచికిత్స, తదుపరి వైద్య ఖర్చుల కోసం సుమారు 5 లక్షల రూపాయలు అవసరమవుతాయి. అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుకోవడం ఆ పేద కుటుంబానికి శక్తికి మించిన భారంగా మారింది. కార్పెంటర్ జీవితంలో అనేక కష్టాలు వచ్చాయని, ప్రస్తుతం కొడుకు పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని తల్లిదండ్రులు లబోదిబోమని విలపిస్తున్నారు. ఒక యువకుడి ప్రాణాన్ని కాపాడాలనే తపనతో ఆ కుటుంబం దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్లిష్ట సమయంలో మనం అందించే చిన్నపాటి ఆర్థిక సాయం కూడా వైభవ్ ప్రాణాలను నిలబెట్టగలదు. సహాయం చేయాలనుకునే వారు సల్లూరి శిరీష పేరు మీద ఉన్న గూగుల్ పే, ఫోన్ పే నెంబర్ 8143227832 ద్వారా విరాళాలు, నగదు బదిలీ చేయవచ్చు. సామాజిక బాధ్యతగా ఈ సమాచారాన్ని మీ మిత్రులకు, బంధువులకు షేర్ చేసి, వైభవ్ తిరిగి ఆరోగ్యవంతుడిగా ఇంటికి రావడానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని అతని తల్లిదండ్రులు చేతులు జోడించి ప్రార్థిస్తున్నారు. చిన్న సహకారం ఒక నిండు ప్రాణానికి కొత్త జీవితాన్ని ఇస్తుంది అని ఆ దిశగా స్వచ్ఛంద సేవకులు, సామాజిక బాధ్యులు, దాతలు అందించాలని కోరుతున్నారు.



# ఇబ్రహీంపూర్‌లో నూతన పంచాయతీ కార్యదర్శిసందీప్‌కు సన్మానం చేసిన సర్పంచ్ పోకల శ్రీనివాస్

**జనగామ మార్చి 13( డిడి9 వార్త )**
జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో నూతనంగా విధుల్లోకి చేరిన పంచాయతీ కార్యదర్శి సందీప్ ని గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్ మరియు పాలకవర్గ సభ్యులు గౌరవప్రదంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేలా కార్యదర్శి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబెర్స్ నూనె ఉప్పలయ్య మల్లేష్ పండుగ రాజేశ్వరి, కాసర్ల లక్ష్మయ్య,దొరగొల్ల పర్వతాలు మేడిపల్లి నరేష్ పండుగ యాకన్న, మేకల శంకరయ్య , గాజుల పాటి మైసరావ్ పండుగ మహేష్ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తరగతులు ప్రారంభం

- మార్చి 15 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):**
గోదావరిఖనిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్-055లో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు తెలిపారు.

2వ, 4వ మరియు 6వ సెమిస్టర్‌లకు చెందిన విద్యార్థులకు మార్చి 15, 2026 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.

సంబంధిత విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. మరిన్ని వివరాల కోసం గోదావరిఖని స్టడీ సెంటర్-055ను సంప్రదించవచ్చని తెలిపారు.











# సింగరేణి సెక్యూరిటీ కార్మికుల ఆర్తనాదం!!

- **కొత్త టెండర్ల పేరుతో ఉపాధికి ఉరి**
- **నిబంధనల వేధింపులు.... వేతన కోత**
- **పదేళ్ల సేవలకు పాతరేస్తారా?**
- **సింగరేణిని కాపాడుతున్న గార్డుల కన్నీటి గాథ**
- **అనుభవానికా.. అంగబలానికా ప్రాధాన్యత?**
- **ఇరవై ఏళ్లుగా పనిచేసిన వారికి మళ్లీ 'రన్నింగ్' పరీక్షలా...."నాన్ సెన్స్"**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):**

20 ఏళ్లుగా ఎండనక, వాననక ప్రాణాలకు తెగించి సింగరేణి ఆస్తులను కాపాడిన ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికుల బతుకులు ఇప్పుడు రోడ్డున పడ్డాయి. కొత్త టెండర్ల ప్రక్రియలో యాజమాన్యం విధిస్తున్న అహేతుక నిబంధనలు వేలాది కుటుంబాల్లో చీకట్లు నింపుతున్నాయి. ముఖ్యంగా భూపాలపల్లి, మందమర్రి, రామగుండం3 ఏరియాల్లో పాత కార్మికులను తొలగించి, కొత్త నియామకాల పేరుతో శారీరక పరీక్షలు (రన్నింగ్, హైట్, వెయిట్) నిర్వహించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

**ప్రధాన సమస్యలు ఇవే!!**

నిబంధనల వేధింపులు ఏళ్ల తరబడి పనిచేస్తున్న అనుభవజ్ఞులకు ఇప్పుడు కొత్తగా శారీరక దారుఢ్య పరీక్షలు పెట్టడం వారిని కావాలనే విధులకు దూరం చేసే కుట్రగా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వేతన కోత**

మందమర్రిలో 213 మంది గార్డులను సెక్యూరిటీ విధుల నుండి తొలగించి, 'సివిల్ క్యాజువల్ లేబర్'గా పరిగణించడం వల్ల రోజుకు రూ. 159 చొప్పున వేతనం తగ్గుతోంది. ఉపాధి భద్రత శూన్యం టెండర్లు మారిన ప్రతిసారీ పాతవారిని తొలగించి కొత్తవారిని తీసుకోవడం వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. భూపాలపల్లిలో 'సాయి బాలాజీ అసోసియేట్స్' ప్రకటనతో 200 పైగా కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి.

**నిబంధనల పేరుతో ఉపాధికి ఉరి వేయొద్దు**

ఐఎఫ్టీయూ నేత ఆకుల వెంకన్న గర్జన సంవత్సరాలుగా సింగరేణి ఆస్తులను కంటికి రెప్పలా కాపాడిన పాత సెక్యూరిటీ కార్మికులను కొత్త టెండర్ల సాకుతో రోడ్డున పడేయడం అత్యంత దుర్మార్గం. ఇప్పటికే విధుల్లో ఉండి, వయసు మళ్ళిన అనుభవజ్ఞులైన కార్మికులకు ఇప్పుడు కొత్తగా రన్నింగ్, హైట్, వెయిట్ వంటి శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించడం అంటే వారిని కావాలనే పనిలోనుంచి తొలగించడమే. మేనేజ్‌మెంట్ విధిస్తున్న ఇటువంటి అహేతుక నిబంధనలను ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోంది. కొత్తగా చేరే వారికి పరీక్షలు పెట్టినా మాకు అభ్యంతరం లేదు కానీ, పదేళ్లుగా ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న పాత కార్మికులను మాత్రం ఎటువంటి షరతులు లేకుండా, పాత వేతన రక్షణతోనే విధుల్లోకి తీసుకోవాలి. సెక్యూరిటీ గార్డుల హోదాను మార్చి, వేతనాల్లో కోత విధించే కుట్రలను సహించేది లేదు. తక్షణమే ఈ వివాదాస్పద కండిషన్లను రద్దు చేయకపోతే, సింగరేణి వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి ఆందోళనలు ఉధృతం చేస్తాం. అవసరమైతే ఈ అన్యాయంపై న్యాయస్థానంలో పోరాడటానికైనా వెనకాడబోం అని వెంకన్న హెచ్చరించారు.

**కార్మికుల కన్నీళ్లతో సింగరేణిని నడపలేరు!!**

సింగరేణి అర్జీ త్రీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,అవుట్సోర్సింగ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇంచార్జ్ గుత్తికొండ రాజేందర్ హెచ్చరిక సంస్థ లాభాల బాటలో పయనించడానికి తమ రక్తాన్ని, చెమటను ధారపోసిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నేడు గాలికి వదిలేయడం అత్యంత అమానుషం. టెండర్లు మారినప్పుడల్లా కార్మికులను మార్చే ఈ కాంట్రాక్ట్ సంస్కృతికి స్వస్తి పలకాలి. ఇరవై ఏళ్లుగా అడవి ప్రాంతాల్లో, గనుల వద్ద ప్రాణాలకు తెగించి కాపలా కాసిన వారికి నేడు శారీరక పరీక్షల పేరుతో పరీక్షలు పెట్టడం అంటే వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. భూనిర్వాసితుల పేరిట కొత్త నియామకాలు చేపడుతూ, ఇప్పటికే విధుల్లో ఉన్న వారిని రోడ్డున పడేయడం వల్ల వందలాది కుటుంబాలు వీధుల పాలవుతున్నాయి. సింగరేణి యాజమాన్యం తక్షణమే తన మొండి వైఖరిని వీడాలి. పాత కార్మికులందరికీ షరతులు లేని ఉపాధి భద్రత కల్పించడమే కాకుండా, వారి వేతనాల్లో పైసా కోత పడకుండా చూడాల్సిన బాధ్యత సంస్థపై ఉంది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోకపోతే, కార్మికుల ఆగ్రహం సింగరేణి వ్యాప్తంగా కార్మిక గర్జనగా మారుతుందని, ఉత్పత్తిని నిలిపివేసి నిరసనలు తెలుపుతామని గుత్తికొండ రాజేందర్ స్పష్టం చేశారు.




## గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా మహాసభలో సమస్యలపై గళమెత్తిన సర్పంచ్ పోకల శ్రీనివాస్

**జనగామ, మార్చి 13 (DD9 వార్త ) బ్యూరో**

గొర్రెల మేకల పెంపకం దారుల 3వ జిల్లా మహాసభలో ఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్ సభ వేదికపై ప్రసంగిస్తూ గొల్ల-కురుమల సమస్యలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు తమ కులవృత్తి అయిన గొర్రెలు, మేకల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నప్పటికీ గ్రామాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గొర్రెల మేతకు సరైన స్థలాలు, అవసరమైన వసతులు లేకపోయినా కులవృత్తిని కొనసాగిస్తూ ప్రజల అవసరాల కోసం మటన్ ఉత్పత్తిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం 1996లో ప్రవేశపెట్టిన 559 జీఓ ప్రకారం గ్రామాల్లో ఖాళీ భూములను గొర్రెల మేతకు అనుమతించాలని, ప్రతి గొర్రెల కాపరికి షెడ్లు, తాగునీటి వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, జనగామ జిల్లా అధ్యక్షుడు సాదం రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, పయ్యావులు రవి,దొరగోల్ల పర్వతాలు, బర్ల బాలరాజు, మల్లేష్, గట్టయ్య, కుమార్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయ వివాదం: రాష్ట్ర దేవాదాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం

**మంగపేట మార్చి 13డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో అర్చకుల మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించేందుకు తెలంగాణ అర్చక సంఘాల నాయకులు దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తణుగుల రత్నాకర్, ములుగు జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు ఎల్లప్రగడ సూర్యనారాయణ శర్మ తదితరులు కలిసి స్వామివారిని దర్శించుకుని దేవాలయంలో జరుగుతున్న వివాదాలపై అర్చకులు, దేవాలయ ఉద్యోగులతో చర్చించారు.

ఇటీవల స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో రిటైర్డ్ అర్చకుడు భద్రాచలం క్షేత్రానికి చెందిన అర్చకులతో కలిసి



దేవాలయంలో పనిచేస్తున్న బ్రాహ్మణ అర్చకులపై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కులాల ప్రస్తావన తీసుకురావడం సమంజసం కాదని వినతిపత్రంలో పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడుతూ గంగు ఉపేందర్ శర్మ తెలిపారు: బ్రాహ్మణులలో శ్రీ వైష్ణవ, ఆరాధ్య, మాధ్వ, నియోగి వంటి శాఖలు అన్నీ బ్రాహ్మణ వర్గానికే చెందుతాయని, దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్షన్ 43 కింద నమోదైన దేవాలయాల్లో ఆగమశాస్త్రానికి అనుగుణంగా ఉత్తీర్ణులైన అర్చకులే పూజా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మల్లూరు దేవస్థానంలో బ్రాహ్మణులు మరియు వైష్ణవులు కలిసి దాదాపు 40 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని తెలిపారు.

తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తణుగుల రత్నాకర్ మాట్లాడుతూ అర్చకుల నియామకాలు దేవాదాయ చట్టం ప్రకారమే జరుగుతాయని, ఈ విషయంలో హైకోర్టు మరియు సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయని చెప్పారు. చిన్న చిన్న విషయాలపై విమర్శలు చేయడం, ఘర్షణలు సృష్టించడం తగదన్నారు.

అవసరమైతే వైష్ణవ పాంచరాత్ర ఆగమ పండితుడు శ్రీ దండి చిన్న జీయర్ స్వామి సమక్షంలో ఈ వివాదాన్ని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించినట్లు తెలిపారు. అలాగే ఈ విషయాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు.

# ఉచిత గాలి కుంటా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన యశస్విని రెడ్డి

- **ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని**



**పాలకుర్తి మార్చి 13(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ, జనగాం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలి కుంటా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గౌరవ పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కూడా హాజరై కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం రైతులకు ముఖ్యమైన ఆదాయ వనరుగా మారిందని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను కూడా అభివృద్ధి చేసుకుంటే రైతులు ఆర్థికంగా మరింత బలపడతారని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యం కాపాడటం చాలా ముఖ్యమని, గాలి కుంటా వంటి అంటువ్యాధులు సోకితే పశువులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు పశువులలో గాలి కుంటా వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి పశువైద్య శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ప్రతి గ్రామంలో పశువులకు టీకాలు వేయడానికి వైద్య బృందాలను పంపుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే పాలు, పాల ఉత్పత్తులు పెరుగుతాయని, రైతులకు అదనపు ఆదాయం వస్తుందని ఆమె పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులు మరియు పశుపోషకుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు తెలిపారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు మాట్లాడుతూ పశువైద్య శాఖ అధికారులు గ్రామాల వారీగా టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతు తన పశువులకు టీకాలు వేయించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పశువులకు టీకాలు వేస్తున్న విధానాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# ములుగు ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్లకు తాళాలు

- **అవస్థలతోరోగులు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు ఏరియా ఆసుపత్రి కి వచ్చే రోగులు మరుగు దొడ్లు మంచి నీటి సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు ప్రభత్వ అధికారులు నెలల తరబడి మరుగు దొడ్ల ను శుభ్రం చేయలేని పరిస్థితిలో వాటికి తాళాలు వేసి మూసివేశారు. తప్ప వాటిని క్లిన్ చేయించలేని దుస్తితి లో అధికారులు ఉండడం బాధాకరం అసలే ఎండాకాలం త్రాగడానికి కనీసం మంచి నీటి సౌకర్యాలు కూడా అందుబాటులో లేవు ఆసుపత్రి లో చేరిన రోగులు ఈ దుస్థితిని చూసి బాధపడుచున్నారు. ఇక్కడికి కూత వేటు దూరం లో పాలనాధికారి కార్యాలయం ఉన్నా వారువచ్చి ఆసుపత్రిని సందర్శించి రోగులు పడుచున్న బాధలను గమనించి వాటికి సరియైన నిధులు కేటాయించి ప్రజలకు చక్కని వైద్యం సూచి శుభ్రత పాటించే విధంగా సిబ్బందిని నిధులను మంజూరు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో కి తేవాలని వృద్ధులు వికలాంగులు నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే స్తోమత లేని వారు ఎంతోమంది ఉన్నారు కొంతమంది వృద్ధులు రోగాల బారినపడి కుటుంబ సభ్యుల ఆదరణ లేనివారు విధి లేని పరిస్థితిలో ప్రభుత్వ దావఖానను వైద్యులను నమ్ముకొని వస్తె ఇక్కడ శ్రీముఖం ఎదురవుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం భద్రయ్య ఆవేదనను ఆసక్తను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలనాధికారులు స్పందించి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి




దుస్థితిని అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం రోగులకు అవస్థలను చూసి సరియైన సదుపాయాలు కల్పించాలని ఎంఆర్పిఎస్ నాయకులు భద్రయ్య పాలనాధికారిని పాలకులను కోరారు.




# లక్ష్మీదేవి పేట విద్యార్థులను అభినందించిన మంత్రి సీతక్క

- **దిశా ఫౌండేషన్ ఇంగ్లీష్ కోర్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**
- **ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థుల విజ్ఞానాన్ని మెరుగులు దిద్దిన ఉపాధ్యాయురాలు**
- **మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర తో అభినందనలు**

**ములుగు, మార్చి 13 (ఆదాబ్ హైదరాబాద్)**

దిశా ఫౌండేషన్ సామాజిక సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషులో నైపుణ్యాలను పెంపొందించేందుకు చేపట్టిన లెర్న్ టు రీడ్ ప్రోగ్రాంలో జిల్లాస్థాయిలో లక్ష్మీదేవి పేట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల ఇన్చార్జి టీచర్ విద్యార్థులను ఇంగ్లీషులో ఉత్తములుగా తీర్చిదిద్దడంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థలు విద్యార్థులకు షీల్డ్ లు, బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థులను ఇంగ్లీషు భాషలో తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయురాలు ను స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూత్రాల రవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. మార్చి 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకల్లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమ్మర మొల్లమాంబ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. రామాయణాన్ని సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యేలా తేటతెలుగులో అందించిన ధన్యజీవి కుమ్మర మొల్లమాంబ గారని, ఆమె తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కవితక్క జన్మదినం సందర్భంగాఅనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలు

- **తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక 5 ఇంక్లైన్‌లోని అమ్మ పరివార్ అనాథాశ్రమంలో తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు అందె సదానందం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనాథాశ్రమంలో ఉన్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు అందె సదానందం, సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ..., కవితక్క తెలంగాణ జాగృతిని స్థాపించి సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తూ తెలంగాణ చారిత్రక వారసత్వ సంపదను కాపాడడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకురాలని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసిన ఘనత కవితక్కకే దక్కుతుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకురాలని వారు కొనియాడారు. కవితక్క నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు బొగ్గుల సాయికృష్ణ, సీనియర్ నాయకులు పత్తి రాజిరెడ్డి, సునీల్, హెచ్ఎంఎస్ నాయకులు సతీష్, ఆశ్రమం నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్ పాల్గొన్నారు.



## తమ సమస్యలపై ఎమ్మెల్యే పాయం ను కలిసి వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు..

**మణుగూరు. మార్చి 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో తమ సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు.

సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తారా, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రమాదేవి, కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుణ్యవతి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఎల్ పి జి గ్యాస్ కొలత దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు

- **జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**
- **అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో చమురు గ్యాస్ కొలత ప్రచారం నమ్మవద్దు**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి13):::**

రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని,జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ కొరత లేదని జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని, వందతులను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. అమెరికాఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు,ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడనుందని వస్తున్న వార్తలను ప్రజలు నమ్మవద్దని, యుద్ధం ప్రభావం వలన జిల్లాలో ఎలాంటి ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసుకున్నా తరువాత సరఫరా ఉన్నట్లే ప్రస్తుతం కూడా అదే విధంగా గ్యాస్ సరఫరా ఉంటుందని, ఎలాంటి జాప్యం ఉండదని, జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గృహ అవసరాలకు వినియోగించే ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు,అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ఎలాంటి కొరత లేదని తెలుపుతూ, జిల్లా ప్రజలు గ్యాస్ పై వస్తున్న అవాస్తవాలను,వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.






# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- **యువతకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపు**
- **రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన**
- **ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):**

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మరియు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ... మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులకు మరియు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ యువతలో ఉన్న శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ వయసులో ఉన్న శారీరక, మానసిక శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాట్లు ఉన్నట్లు తెలిసినప్పుడు ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అలాగే రోడ్డు ప్రమాదాలపై మాట్లాడుతూ, నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. రహదారిపై ఎడమ వైపున ప్రయాణించడం, భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం అవసరమని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు.

సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమైనప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్థులకు అవకాశం కలుగుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.

ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ప్రవచనకర్త ఎస్. పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల సమీపంలోని చిరుతిండి దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ అంకిత్

- **ఆశ్రమ పాఠశాలలు,గురుకులాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశం..**




**మణుగూరు. మార్చి 12 (డి డి 9వార్త)**

జిల్లాలోని బీసీ, ఎస్సీ, మైనారిటీ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసి కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇకపై కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణతో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ఆహారం కలుషితం కావడానికి గల కారణాలను ఆహార భద్రత అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలు, వసతి గృహాల సమీప ప్రాంతాల్లో ఉన్న చిరు తిండ్ల దుకాణాలు, ఐస్‌క్రీమ్ బండ్లు మరియు ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై ఆహార భద్రత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విక్రయించే ఆహార పదార్థాల గడువు తేదీలు, నాణ్యత, నిల్వ విధానాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పాఠశాలలకు బయట నుండి ఆహార పదార్థాలు తీసుకురావడం అనుమతించరాదని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పాఠశాలల వంటగదులు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, ఆహార భద్రత అధికారి శరత్, ఆర్సీఓలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 18న పెద్దపల్లిలో సివిల్ సప్లై హమాలీల జనరల్ బాడీ సమావేశం

- **సమావేశాన్ని జయప్రదం చేయాలి**
- **ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపు**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 13 (డిడి9 వార్త):**
పెద్దపల్లి జిల్లాలో ఈ నెల 18న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సివిల్ సప్లై పెద్దపల్లి పాయింట్ రాఘవపురంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కడారి సునీల్ మాట్లాడుతూ..., ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సివిల్ సప్లై హమాలీ కార్మికులకు లారీ మామూలు గత నాలుగు సంవత్సరాలుగా పెంచకపోవడంతో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాల సివిల్ సప్లై హమాలీ పాయింట్లకు చెందిన కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఈ నెల 18న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్. బాలరాజు హాజరవుతున్నట్లు చెప్పారు. అందువల్ల మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాల హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం. కుమార్, కడారి తిరుపతి, బెల్లపు శీను, సతీష్, కందుల శ్రీను, పోషమల్లు, నరేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలు, రాజకీయ పరిస్థితులపై బీజేపీ సమావేశం



**జనగామ మార్చి 13(డిడి 9వార్త )బ్యూరో**
స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాల్సిన అవసరం వంటి అంశాలపై చర్చించారు.

అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు పరిస్థితిపై కూడా సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో చురుకుగా పనిచేయాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జఫర్గడ్ మండల పార్టీ అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుస్స రాములు, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు గుగులోత్ మధు నాయక్, కౌన్సిలర్లు రాజారపు రజనీ ప్రకాష్, వంగ వేణు, బాస్కుల రాజేందర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి ప్రతినిధులుగా మారిన విద్యార్థులు

- **చల్వాయి మోడల్ స్కూల్ ములుగు జిల్లా**
- **వివిధ దేశాల ప్రతినిధులు గా మారిన విద్యార్థులు.**
- **రాష్ట్ర స్థాయికి ములుగు జిల్లా నుండి 11 మంది విద్యార్థుల ఎంపిక.**



**డీ డీ 9 వార్త, ములుగు :**
ములుగు జిల్లా పాఠశాల విద్యా శాఖ మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల 6 నుండి 9వ తరగతి విద్యార్థులతో తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి లో జిల్లా స్థాయి మోడల్ ఐక్యరాజ్యసమితిని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా విద్యాధికారి శ్రీ ఏ. సిద్ధార్థ రెడ్డి గారు, అకాడ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ బూత్కూరి శ్యాంసుందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో డి.ఆర్.పి లు రామకృష్ణ, ఏడుకొండలు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్లానింగ్ శ్రీహర్షం రాజుగారు, కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ శ్రీ సాంబయ్య గారు,

రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గడల నాగేశ్వరరావు గారు, జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులు శ్రీ బి కమలాకర్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ పాయం వీరనారాయణ గారు,జిల్లా కోశాధికారి శ్రీ బి.ఏడుకొండలు గారు, గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ గారు హాజరైనారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన మోడల్ ఐక్య సమితి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితిలో ఉండే జనరల్ అసెంబ్లీ, యూనిసెఫ్, యునెస్కో మొదలైన సంస్థల ప్రతినిధులుగా విద్యార్థులు పూర్తిగా ఆంగ్లంలోనే ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ విషయాలపై అవగాహన పెంచడం కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ ఐక్యరాజ్యసమితిలో కూడా ఉద్యోగాలు చేసే విధంగా మాట్లాడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి మోడల్ ఐక్య రాజ్యసమితికి నామినేట్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ గడల నాగేశ్వరరావు వ్యవహరించారు. మోడల్ ఐక్యరాజ్యసమితిలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ జిల్లాస్థాయి మోడల్ ఐక్యరాజ్యసమితిలో పాల్గొనడం మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు రామకృష్ణ , బి.ఏడుకొండలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, జిల్లాలోని అన్ని పి. యం.శ్రీ స్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు సుమారు వందకు పైగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి

**డీ డీ 9 వార్త, ములుగు :**
సామరస్యంతో, సోదరభావంతో అన్ని మతాల ప్రజలతో కలిసి ఉండటం మన సంస్కృతి అని టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమర్ సింగ్, వెంకట్ రెడ్డి, లియాకత్ మరియు పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ..

- **విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చూడాలని ఆదేశం..**

**మణుగూరు.మార్చి 13 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మణుగూరు ఇంచార్జి ఎంపిడిఓ పల్నాటి వెంకటేశ్వరరావు శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో వంటగదిని పూర్తిగా పరిశీలించి, విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు.హాస్టల్ లో వసతులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడిఓ హాస్టల్ వార్డెన్ కు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థికి పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని, వారికి అన్నిరకాల వసతులు కల్పించాలని హాస్టల్ ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.

## ఆయుష్ మందుల నాణ్యత, సరఫరాపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ ,మార్చి 13 (డిడి 9వార్త )**



వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ఆయుష్ వైద్య కేంద్రాల్లో మందుల నాణ్యత, సరఫరా పరిస్థితిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల్లో నిర్వహించిన తనిఖీలు, సేకరించిన నమూనాలు, నాసిరకం మందులపై తీసుకున్న చర్యల వివరాలు ఇవ్వాలని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖను కోరారు. దీనికి సమాధానంగా కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ మాట్లాడుతూ ప్రజారోగ్యం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని తెలిపారు. తెలంగాణలో ఈఔషధి (eAushadhi) డిజిటల్ వ్యవస్థ ద్వారా ఆయుష్ మందుల నిల్వలు, సరఫరాను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాను కృషి కొనసాగిస్తానని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.



## 43వ డివిజన్ లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టిన కార్పోరేటర్ దొంత శ్రీనివాస్

**డిడి9వార్త / రామగుండం మర్చి 14:**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి మున్సిపల్ మేయర్ మాంకాళి స్వామి కి మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు డ్రైడే ఫ్రైడే విశేష స్పందనకు డివిజన్ ప్రజల పక్షాన కు తజ్ఞతలు తెలియజేసిన 43 డివిజన్ కార్పొరేటర్.డివిజన్లో నీ పలుబస్తీలలో(డ్రై డే ఫ్రైడే) మహిళ లకు అవగాహన మరియు పలు సూచనలు చేసిన డివిజన్ కార్పొరేటర్..ఈరోజు రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 43 డివిజన్ లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు మరియు డివిజన్ ప్రజల సమక్షం లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రజలందరూ ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధుల వ్యాపించకుండా జాగ్రత్తగా ఉండాలని పిలుపునిస్తూ పలు సూచనలు చేస్తూ డివిజన్ ప్రజలకు పలు సూచనలు చేయడం జరిగింది ఇందులో భాగంగా కూలర్లు, చెట్ల పొదలలో ఎక్కువగా నీరు నిల్వ ఉండకుండా చూడడం చెత్తాచెదారం ఉండకుండా చూసుకోవడం వంటివి చేయడం తో పాటు ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఈ నెల 15న తుడుం దెబ్బ ములుగు జిల్లా కమిటీ ఎన్నికలు

**మంగపేట మార్చి 13డీడీ 9 వార్త**

మార్చి 15, 2026న ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు ములుగు జిల్లా ఏటూరునాగారం లో నూతన జిల్లా కమిటీని నిర్మించనున్నట్లు ఆదివాసి విద్యార్థి సంఘం (ASU) రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ తెలిపారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా కమిటీతో పాటు ఆదివాసి విద్యార్థి సంఘం (ASU), ఆదివాసి మహిళా సంఘం (AMS) కమిటీలను కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా నాయకులు, ముఖ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా. మైపతి అరుణ్ కుమార్, జాతీయ అధ్యక్షుడు ఈసం సుధాకర్, ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు పొడేం బాబు, కార్యదర్శి చందా రఘుపతి, రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మణరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ఏటూరునాగారం లో నిర్వహించనున్నారు.





## చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి రూ.10 కోట్ల మాస్టర్ ప్లాన్ -ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ మార్చి 13(డిడి 9 వార్త)**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని చిల్పూర్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.10 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రెండు నెలల్లో ముఖ్య మంత్రి ద్వారా నిధులు మంజూరు చేయించి ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన చెప్పారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత దేవాదాయ శాఖ అధికారులు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొట్లపల్లి శ్రీధర్ రావును ఆలయ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, లింగాల జగదీష్ చందర్ రెడ్డి రవికోళ్ల గౌడ్ పాలకవర్గ సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వడ్డే పద్మావతి గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. మార్చి 13 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని ఫిష్ మార్కెట్ ప్రాంతానికి చెందిన వడ్డే పద్మావతి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పద్మావతి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కుటుంబానికి ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, సీనియర్ నాయకులు పోలమూరి రాజు, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎస్. గణేష్ రెడ్డి, రామ్ రెడ్డి, పాతూరి వెంకన్న, బానోతు లక్ష్మణ్, చింతల కృష్ణ, మహబూబ్, వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, వెంకట్రావు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో అస్వచ్ఛ ఆహారం విక్రయం

- **మూడు హోటళ్లపై కేసులు**

**రాజేంద్రనగర్ మార్చి13 డిడి 9 వార్త**

అత్తాపూర్ పరిధిలో అస్వచ్ఛంగా నిల్వ చేసిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న మూడు హోటళ్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎన్. నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో పాడైపోయిన మాంసాహారం, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలు బయట పడ్డాయి. పిల్లర్ నంబర్ 127 వద్ద ఉన్న మొఘల్ బావార్చి హోటల్ లో మాంసం, కూరగాయలను అస్వచ్ఛంగా నిల్వ చేసినట్లు గుర్తించారు.అలాగే ఎన్.ఎం. గూడాలోని బాలాజీ ధాబా టైటానియం లో పాడైపోయిన కూరగాయలు నిల్వ చేసి ఉంచినట్లు బయటపడింది. అదేవిధంగా ఎం.ఎం.పహాడీ కూడలి వద్ద ఉన్న షాహీ కళ్యాణి బిర్యానీలో కోడి మాంసం వంటకాలు,బీఫ్, చట్నీ వంటి పదార్థాలను అస్వచ్ఛంగా నిల్వ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా ఆహారం నిల్వ చేసి విక్రయించినందుకు సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.





# నీలాద్రిపేట గండిలో మెగా మెడికల్ క్యాంప్ – సోలార్ లైట్లు, క్రీడా కిట్లు, పిల్లలు బ్యాగులు, మహిళలకు చీరలు, పంపిణీ...

- **ఎస్పీ పి. రోహిత్ రాజ్, ఓఎస్డీ నరేందర్ చేతుల మీదుగా సోలార్ లైట్లు, నిత్యావసరాల పంపిణీ...**
- **విద్యార్థులకు బ్యాగులు, యువతకు వాలీబాల్ కిట్లు అందజేత...**
- **గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు – యువతకు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచన.....**



**కరకగూడెం, మార్చి 13,DD9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం నీలాద్రిపేట గండి గ్రామంలో జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజ్, ఐపీఎస్ కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజ్, ఐపీఎస్, ఓఎస్డీ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలాద్రిపేట గండి గ్రామస్తులకు సోలార్ లైట్లు, నిత్యావసర సామగ్రి, మహిళలకు చీరలు, విద్యార్థులకు పాఠశాల బ్యాగులు పంపిణీ చేయడంతో పాటు యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్న వయసులోనే పిల్లలను పనులకు పంపకుండా తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, వారి భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో ఎవరూ మద్యానికి బానిసై గొడవలకు దిగకుండా శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించే విషయమై జిల్లా కలెక్టర్తో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఓ ఎస్ డి నరేందర్ మాట్లాడుతూ... పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ తమ సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటం అందరి బాధ్యత అని తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సహకరించి సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

**సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ....**

గ్రామాల్లో నేరాలు, చెడు అలవాట్లు లేకుండా సమాజాన్ని మంచి దిశలో నడిపేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. గ్రామస్తులు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. కరకగూడెం ఎస్సై పి.వి.ఎన్. రావు మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం యువకులతో కలిసి ఎస్పీ రోహిత్ రాజ్ సరదాగా వాలీబాల్ ఆడుతూ వారిని ప్రోత్సహించారు. మెగా మెడికల్ క్యాంప్లో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు... ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్సై పి.వి.ఎన్. రావు, స్థానిక ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రవితేజ, మణుగూరు సూపరింటెండెంట్ సునీల్, ప్రైవేట్ వైద్యులు డాక్టర్ శశిధర్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ ఉమాశంకర్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.....





# గిరిజన బిడ్డల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదు

- **అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన మాజీ MLA మెచ్చా...**

**అశ్వరావుపేట:మార్చి13(డిడి 9వార్త)**

అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విదార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని అక్కడ ఉన్న విద్యార్థులను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA,BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు స్థానిక BRS నాయకులతో కలిసి పరామర్శించారు.విద్యార్థులతో మాట్లాడారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని.ఎటు చూసినా ఫుడ్ పాయిజన్ లు అయ్యి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే కనీసం పట్టించుకోడానికి సైతం ఎవరు ముందుకు రావడంలేదని.కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అక్కడ విద్యార్థులు ఏం తింటున్నారో పర్యవేక్షించే నాధుడే లేడని...రాష్ట్ర ప్రభుత్వానికి కూల్చడాల మీద ఉన్న శ్రద్ధ చదువుకునే విద్యార్థుల మీద రాష్ట్ర ప్రజల మీద లేదని.కుళ్ళిన కూరగాయలతో నాణ్యత లేని భోజనం పెట్టి ఎవరి ప్రాణాలు తీయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సుమారు 30



మంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారంటే అది సిబ్బంది నిర్లక్ష్యమే కాదని ప్రభుత్వాల అసమర్థత కూడా అని.విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే సిబ్బంది ఫోన్లలో మునిగిపోవడం దారుణమని. విద్యారంగాని నెంబర్ వన్ గా మార్చేస్తా అని పదే పదే గొప్పలు చెప్పుకునే వారు ఎటు వెళ్ళారో తెలియడం లేదని.ఎంతసేపు ముందు చూపుతో సంపాదించడమే కాకుండా వెనక ఏం జరుగుతుందో కూడా చూసుకోవాలని. తల్లిదండ్రులు సైతం భయపడే పరిస్థితి నెలకొందని...తక్షణమే బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని.ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి విద్యార్థుల భద్రతకు భరోసా ఇవ్వాలని.గిరిజన బిడ్డల ప్రాణాలతో ఆడుకుంటె సహించేది లేదని అన్నారు.



# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు. మార్చి 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2027 వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీవో రాహుల్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, రవాణా మరియు భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మొగిలిగిద్ద గ్రామంలో ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

- **మొగిలిగిద్ద గ్రామ సర్పంచ్ ఎశమోని కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి13):**

ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ సర్పంచ్ ఎశమోని కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్లో పాల్గొని రంజాన్ మాసపు పవిత్రత, సౌభ్రాతృత్వాన్ని కొనియాడారు. సమాజంలో సామరస్య వాతావరణం నెలకొనాలని, ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడికి హాజరైన ముస్లిం పెద్దలు, ప్రజలను అభివాదం చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, కృష్ణవేణి నరేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), ఎస్పీ శివ, గోపాల్, మొగిలిగిద్ద గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ కవయిత్రి మొల్ల గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తాటి..

**అశ్వరావుపేట:మార్చి 13(డిడి 9వార్త)**

దమ్మపేట మండలం మల్కారం గ్రామంలో కుమ్మర శాలివాహన కులస్తుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ కవయిత్రి మొల్ల గారి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రం మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు.. ఈ సందర్భంగా కుమ్మర శాలవాహన సంఘం నాయకులు తాటి గారిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను రాసినది. ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయలు సమయం (16వ శతాబ్దం) లోనిదని ప్రశస్తి. మొల్ల శైలి చాలా సరళమైంది, రమణీయమైంది అన్నారు. మొల్ల రామాయణం ఆరు కాండాలలో 871 పద్యాలతో[1] కూడుకుంది. ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతి. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉంది అన్నారు.. ఈ కార్యక్రమంలో అంకత ఉమా మహేశ్వర రావు, రాచురిపల్లి సర్పంచ్ చిట్టి బాబు,మల్కారం మాజీ సర్పంచ్ రూప్ సింగ్, దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ ,రావూరి వీరయ్య,తిరువీధుల ధన్ రాజ్, నల్లపు నాగేంద్ర,బాలాజీ,ఈశ్వర్,యేసు బాబు,శ్రీను, వార్డ్ మెంబర్ సవలం నరసింహా రావు,గోవింద రావు కుమ్మర శాలవాహన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో దివ్యాంగుల విద్యార్థులకు సరైన ఏర్పాటు చేయాలి

- **దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్**

**డీ డీ 9 వార్త, ములుగు :**



పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేమధ్యంలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్ అధికారులను విజ్ఞప్తి చేసినారు. పరీక్ష కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు ర్యాంపులు వీల్ చైర్స్ సదుపాయం ప్రత్యేకంగా కూర్చోవడానికి అనుకూలమైన బెంచీలు సదుపాయాలు తప్పని సరిగా కల్పించాలని కోరినారు. ముఖ్యంగా దృష్టిలోపం ఉన్న దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యం అదనపు సమయం వంటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సహాయ సిబ్బందిని నియమించాలన్నారు. విద్య హక్కు ప్రతి విద్యార్థికి సమానమని దివ్యంగా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది దివ్యాంగ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పెద్ద బోయిన శ్రీనివాస్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.






## స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి రూ.63.33 కోట్ల బడ్జెట్ ఆమోదం

**స్టేషన్ ఘనపూర్, మార్చి 13 (డీడీ9 వార్త) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు.మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బడ్జెట్ అంచనాలపై చర్చించి రూ.63 కోట్ల 33 లక్షల 70 వేల బడ్జెట్‌ను మున్సిపాలిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. పట్టణంలో మార్కెట్ ఏర్పాటు కోసం బస్టాండ్ సమీపంలోని శ్రీ తిరుమలనాథ ఆలయ భూమిని లీజుకు తీసుకోవాలని, అలాగే పార్క్ అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్న సుమారు నాలుగు ఎకరాల భూమిని లీజుకు తీసుకునేలా తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు. మున్సిపాలిటీ పరిధిలో వంద శాతం పన్నులు వసూలు అయ్యేలా అధికారులు, కౌన్సిలర్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. పన్నులు సమర్థంగా వసూలు చేస్తేనే ఉద్యోగులకు జీతాలు చెల్లించడం, అభివృద్ధి పనులు చేపట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా ముందుగా వాణిజ్య, వ్యాపార పన్నుల వసూలుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ నీల రాజమ్మ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాకారం సర్పంచి ఆత్మహత్యాయత్నం

- **ఉప సర్పంచ్ వేధింపులే కారణం అంటూ ఆరోపణ**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లాలోని జాకారం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య నెలకొన్న విభేదాలు మహిళా సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. ఉప సర్పంచ్ వేధింపులతో ఉప సర్పంచ్ కి ప్రత్యేక ఛాంబర్ ఏర్పాటు చేయాలని ఒత్తిడి గ్రామంలో ఉప సర్పంచ్‌గా ఉన్న తనకు గ్రామపంచాయతీలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలని, తన కోసం ప్రత్యేకంగా గది ఏర్పాటు చేసి చాంబర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌పై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో తాను సొంతంగా కొనుగోలు చేసిన కుర్చీలు, టేబుళ్లు పెట్టుకునేందుకు ప్రత్యేక గది ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసినట్లు వార్డు నెంబర్లు చెబుతున్నారు. ఈ విషయంపై సర్పంచ్‌తో తరచూ వాగ్వాదాలు జరుగుతుండగా, గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడం విషయంలో కూడా ఉప సర్పంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

**మహిళా సర్పంచ్‌పై ఒత్తిడి....**

మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు జాకారం సర్పంచ్ సమత గ్రామ అవసరాల కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడాన్ని ప్రశ్నిస్తూ, ప్రతి చిన్న విషయాన్ని సమస్యగా మారుస్తూ ఉప సర్పంచ్ మరియు అతని తమ్ముడు కలిసి తనపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, మహిళా సర్పంచ్ కావడంతో తనను అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని జాకారం సర్పంచ్ సమత ఆరోపిస్తుంది.



ఈ వేధింపులను తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన సర్పంచ్ గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆమెను ములుగు జిలా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ క్రమంలో వెంటనే వైద్యులు పరీక్షించి, వైద్య చికిత్సలు అందించారు.ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

**గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు...**

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

ఈ ఘటన బయటకు రావడంతో జాకారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహిళా ప్రజాప్రతినిధిపై ఇలాంటి వేధింపులు జరిగాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి...

**మార్చి 13 డిడి9 వార్త వెంకటాపురం.**

తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మరియు తుడుం దెబ్బ సంఘాల నాయకత్వ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంకటాపురం మండలంలో గిరిజన గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల మంజూరై మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రభుత్వం ఇప్పటికి నిధులు మంజూరు చేసి పక్కా భవనాలు నిర్మించలేదని వారు తెలిపారు. దీని కారణంగా ఆదివాస విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. ప్రస్తుతం వాజేడు మండలంలో గురుకుల పాఠశాల తాత్కాలికంగా నిర్వహిస్తున్నారని, అక్కడ సుమారు 250 మంది విద్యార్థులు గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే రానున్న జూన్ అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లు మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురంలో గిరిజన గురుకుల బాలిక పాఠశాల మరియు కళాశాలకు నిధులు మంజూరు చేసి నూతన భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనేమ్ రామచంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు, జిల్లా కార్యదర్శి కుచింటి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.







## ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు

# శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...

**అశ్వరావుపేట:మార్చి13 (డిడి 9 వార్త)**

ములకలపల్లి మండలంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు మండలంలోని రాచన్నగూడెం గ్రామంలో సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడనున్న సీసీ రోడ్లు స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం మూకమామిడి గ్రామ పంచాయతీకి నూతనంగా 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు

అదేవిధంగా ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ కానుకలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్ , కారం సుధీర్ , సర్పంచులు మడకం విజయ , కల్లూరి కిషోర్ , కోర్స ఆదిలక్ష్మి , ఎమ్మార్వో భాగ్యలక్ష్మి , ఎంపీడీవో రామారావు , ఎంపీఓ రమేష్ బాబు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్ , పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...

**అశ్వరావుపేట:మార్చి13 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండల కేంద్రంలో MRO కార్యాలయం నందు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన కాలమని ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు పరస్పర సహకారం సోదరభావం పెంపొందుతాయన్నారు పేదమధ్యతరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రంజాన్ తోఫాను అందజేస్తోందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి , ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాస రావు , మందలపల్లి గుజ్జుల శ్రీనివాసరావు , ఎమ్మార్వో రామ్ నరేష్ , ఎంపీడీవో రవీందర్ రెడ్డి , చిన్నశెట్టి యుగంధర్ , పర్వతనేని ప్రసాద్ , అత్తులూరి వెంకట్రావు , పగడాల రాంబాబు , కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు





## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- **యువత ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ రైడ్ చేస్తే కేసులు నమోదు**
- **గంజాయి తాగిన, విక్రయించిన జైలుకే**
- **పిడిఎస్ బియ్యం విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు**

**మధిర,మార్చి13,(డీడీ9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్రమ రవాణా ప్రభుత్వ నిబంధనలకు లోబడి రవాణా చేయాలని అలాకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే అట్టి ఇసుక ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఏసిపి సారంగపాణి తెలిపారు.శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ మధిర ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే సతపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాష్ డ్రైవింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేసిన లైసెన్స్ ఆర్ సి హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిన అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా వైరా డివిజన్ పరిధిలోని గంజాయి తాగిన అమ్మకాలు చేపట్టిన అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. ఇసుక అక్రమ రవాణా జరిగే సమాచారాన్ని ప్రజలు ఇస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషం ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు. ముందుగా ఇసుక రవాణా చేసే వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు ఇవ్వటం జరుగుతుందని ఆ తర్వాత ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో మధిర సీఐలు మధు రమేష్ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

## రామప్ప ను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్తుడు

**డీ డీ 9 వార్త, ములుగు :**

మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను శుక్ర వారం ఇంగ్లండ్ దేశానికి చెందిన క్రిష్టోఫర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు, వారి వెంట టూరిస్ట్ పోలీస్ శ్రీకాంత్,



దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- **రెండు కేంద్రాల్లో ఎస్ఎస్సీ పరీక్షలు.**
- **మొత్తం 287 మంది విద్యార్థులు హాజరు.**
- **మండలవిద్యాశాఖ అధికారి, గొంది దివాకర్**



**గోవిందరావుపేట, మార్చి 13( డి డి 9 వార్త )**

నేటి నుంచి జరిగే,పదవ తరగతి (ఎస్ఎస్సీ) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండలవిద్యాశాఖ అధికారి, గొంది దివాకర్ తెలిపారు.

మండలంలోని జెడ్పిహెచ్ఎస్, పస్రా నాగారం పరీక్షా కేంద్రంలో బాలురు 73 మంది, బాలికలు 77 మంది కలిపి మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోవిందరావుపేట,పరీక్షా కేంద్రంలో బాలురు 62 మంది, బాలికలు 75 మంది కలిపి మొత్తం 137 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రెండు కేంద్రాల్లో కలిపి మొత్తం 287 మంది విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షలకు హాజరవుతున్నారు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌ను నియమించగా, రెండు కేంద్రాలకు కలిపి మొత్తం ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు 18 మంది ఇన్విజిలేటర్లను విధులు నిర్వహించేందుకు నియమించారు.

పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ కోరారు. పరీక్షా కేంద్రాలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచీలు, గ్యాడ్జెట్లు, కాలిక్యులేటర్లు తీసుకురావడం నిషేధమని స్పష్టం చేశారు. విద్యార్థులు బ్లాక్ పెన్, బ్లూ పెన్ మాత్రమే తీసుకురావాలని, తప్పనిసరిగా ఒరిజినల్ హాల్ టికెట్ వెంట తీసుకుని పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ తెలిపారు.




## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం విజయవంతం

**బోనకల్,మార్చి,(డీడీ9 వార్త):**

రావినూతల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంను గ్రామ సర్పంచ్ బద్రునాయక్ ఉప సర్పంచ్ దొండపాటి నాగేశ్వరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఆవులు గేదలు ఉన్న ప్రతి ఒక్క రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నందు మండల పశువైద్యాధికారి డాక్టర్ వై అన్వేష్ ఆధ్వర్యంలో సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకటనారాయణ,నాగేందర్, రవికృష్ణ,వెటర్నరీ అసిస్టెంట్ శ్రీకాంత్,చెన్నయ్య గోపాల్ మిత్రనాగులమీర,అశోక్,పశుమిత్ర త్రివేణి పాల్గొన్నారు.

---





## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ – పసర సర్పంచ్ భూక్య సుమలత

**గోవిందరావుపేట,మార్చి 13( డి డి 9 వార్త)**

నేటి నుండి ప్రారంభమయ్యే ఎస్ఎస్సీ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థిని, విద్యార్థులకు పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత మరియు ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి హృదయపూర్వకంగా ఆల్ ది బెస్ట్ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…విద్యార్థి జీవితంలోపదవ తరగతి పరీక్షలు ఎంతో కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జీవితంలో మొదటిసారి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నందున విద్యార్థులు ఎలాంటి భయం, ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఇప్పటివరకు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు, తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహాన్ని గుర్తుంచుకుని ప్రతి విద్యార్థి తన ప్రతిభను చాటుకునేలా శ్రమించాలని అన్నారు.

పరీక్షల సమయంలో సమయపాలన పాటిస్తూ ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమాధానాలు రాయాలని, ఏ ప్రశ్న వచ్చినా ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఆలోచించి సమాధానం ఇవ్వాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చి విజయాన్ని సాధించి ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులందరికీ విజయం కలగాలని హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

---

# పీఎం కిసాన్ 22వ విడత నిధుల విడుదల

- **రైతులకు అండగా మోదీ ప్రభుత్వం**
- **రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం**
- **నిరుడు శేఖర్ ముదిరాజ్**

**రాజేంద్రనగర్ మార్చి 13 డిడి 9 వార్త**

దేశంలోని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు అండగా నిలుస్తూ పీఎం కిసాన్ పథకం ద్వారా 22వ విడత నిధులను విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పథకం వల్ల దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతు కుటుంబాలు లాభపడుతున్నాయని తెలిపారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శేఖర్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన సహాయం ఇప్పటికీ అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు.



రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

---

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు…

- **పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..**
- **పకడ్బందీగా నిర్వహణ-ఎంఈఓ జీ.వి.వి సత్యనారాయణ.**

**మార్చి 13 డిడి 9 వార్త వెంకటాపురం.**

నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెంకటాపురం ఎంఈఓ జీ.వీ.వి సత్యనారాయణ తెలిపారు. వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 146మంది, చిరుతపల్లి సెంటర్ 2లో పాఠశాలలో 180 మంది పరీక్షలు రాయనున్నారని, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యం, గాలి వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేశామని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని అత్యవసరంగా అవసరమైతే వైద్య సహాయం అందించేలా ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాయాలని, ఎంతో పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. పరీక్షా సమయం కంటే ముందుగానే హాల్ టికెట్లతో విద్యార్థులు



కేంద్రం వద్దకు చేరుకోవాలని ఆయన సూచించారు. వెంకటాపురం సెంటర్ కు చీఫ్ సూపర్డెంట్ గా ఎస్. ఆనందరావును, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా పి.రోజారాణి, చిరుతపల్లి సెంటర్ కు సూపర్డెంట్ గా ఎల్. వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా, స్వరూప్ సింగ్ నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

---

# జాకారం సర్పంచి ఆత్మహత్యాయత్నం

- **ఉప సర్పంచ్ వేధింపులే కారణం అంటూ ఆరోపణ**
- **ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్**
- **బాధిత సర్పంచికి పలువురి పరామర్శ**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లాలోని జాకారం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య నెలకొన్న విభేదాలు మహిళా సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. ఉప సర్పంచ్ వేధింపులతో ఉప సర్పంచ్ కి ప్రత్యేక ఛాంబర్ ఏర్పాటు చేయాలని ఒత్తిడి గ్రామంలో ఉప సర్పంచ్‌గా ఉన్న తనకు గ్రామపంచాయతీలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలని, తన కోసం ప్రత్యేకంగా గది ఏర్పాటు చేసి చాంబర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌పై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ



క్రమంలో తాను సొంతంగా కొనుగోలు చేసిన కుర్చీలు, టేబుళ్లు పెట్టుకునేందుకు ప్రత్యేక గది ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసినట్లు వార్డు నెంబర్లు చెబుతున్నారు. ఈ విషయంపై సర్పంచ్‌తో తరచూ వాగ్వాదాలు జరుగుతుండగా, గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడం విషయంలో కూడా ఉప సర్పంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

**మహిళా సర్పంచ్‌పై ఒత్తిడి….**

మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు జాకారం సర్పంచ్ సమత గ్రామ అవసరాల కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడాన్ని ప్రశ్నిస్తూ, ప్రతి చిన్న విషయాన్ని సమస్యగా మారుస్తూ ఉప సర్పంచ్ మరియు అతని తమ్ముడు కలిసి తనపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, మహిళా సర్పంచ్ కావడంతో తనను అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని జాకారం సర్పంచ్ సమత ఆరోపిస్తుంది. ఈ వేధింపులను తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన సర్పంచ్ గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆమెను ములుగు జిలా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ క్రమంలో వెంటనే వైద్యులు పరీక్షించి, వైద్య చికిత్సలు అందించారు. ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

**గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు…**

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

ఈ ఘటన బయటకు రావడంతో జాకారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహిళా ప్రజాప్రతినిధిపై ఇలాంటి వేధింపులు జరిగాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జాకారం సర్పంచ్ని పరామర్శించిన గోవింద నాయక్ఉప సర్పంచ్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ జాకారం సర్పంచ్ని టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్ శుక్రవారం పరామర్శించారు.

# మేడారం అభివృద్ధిపై,,, అశ్రద్ధ ఉండొద్దు, !!

- సారలమ్మ గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేయాలి.
- ఆలయ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి.,,
- ఇందిరమ్మ ఇండ్లను తొందరగా పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేయాలి.,,
- అంగన్వాడివిద్యార్థులకు పౌష్టి క ఆహారం అందించాలి.,,
- పిల్లలకు పలకలు,,బుక్స్ పంపిణీ,,
- మేడారం, ఏరియలో పారిశుద్య పనులు సక్రమంగా చేపట్టాలె
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త మార్చి 13**

మేడారం ఏరియలో కలెక్టర్ దివాకర్ టి ఎస్ శుక్రవారం పర్యటించారు, గద్దెలప్రాంతం, రెడ్డిగూడెం,,జాతర పరిసరాలు,పర్యటించి రోడ్లవెంబడి , పారిశుద్యపనులను పరశీలించారు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేస్తె భక్తులకు నీడ ఉంటుంది ఎండతీవ్రత బాగా పెరిగినందున కాల్లుకాలుతాయన్నారు చేయాలన్నారు, అదేవిధంగా ఆలయ అభివృద్ధి పనులను ఇంకా ఆలస్యంచేయకుండా వేగం పెంచాలనన్నారు, ఇందిరమ్మ ఇండ్ల పనులను తొందరగ పూర్తి చేయాలన్నారు మేడారం ఏరియలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసి,గృహప్రవేశాలను చేయించాలని సూచించారు ఇప్పటికె ఆలస్యం కావడం జరిగింది లబ్దాదారులు ఇబ్బందులు పడొద్దు వర్షాకాలం వస్తుంది ఇండ్లనిర్మాణం పనులను పరశీలించారు. అంగన్వాడివిద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.ఎస్ తాడ్వాయి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను, 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఊరట్టం గ్రామ పంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను, అంగ న్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెలపై చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, ఆలయ





రిలేయింగ్ ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

***ప్రణాళికబద్ధంగా పనులు ఉండాలె,,!!**

అనంతరం జిల్లా కలెక్టర్ 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పనులు ఉండాలన్నారు ఈక్రమంలో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భం గా మాట్లడుతూ గ్రామం లో మురికి కాలువ లను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. స్థానిక ప్రజాప్రతిని నిధులు ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమంలో స్వయం గా భాగస్వామ్యం కావాలని గ్రామపంచాయతీ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూసు కోవాలని అన్నారు. పరిశు భ్రత, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టిన అందరూ గ్రామాలలో పరిశు భ్రతకు ప్రాధాన్యత నిచ్చి విజయవంతం చేయా లన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు.

**అంగన్ వాడి కేంద్రాలు,ప్రజ ల ఆరోగ్యం జాగ్రత్త,,!!**

అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లల ఎత్తు, బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని, పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రీస్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని, టీచర్లకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరస్వామి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీధర్, ఆర్ అండ్ బి డి ఈ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రోహిణి, ఊరట్టం గ్రామపంచాయతీ సర్పంచ్ కోరం శైలజ, వెంకటేష్ నాగమణి ప్రజాప్రతినిధులు, మేడారం ఆలయ గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షనె,, లక్షంగ పనులు

- అటవీ అధికారుల సాహసం చూడతరమా,,,
- కొండపర్తి,,మేడారం అడవిలో మంటలు,,,
- తునికాకు కాంట్రాక్టర్లె తగుల బెట్టించి ఉంటారా,,,
- విషయం తెలవగానె ఎఫ్ ఎస్ ఓ లింగయ్య,,బీటదికారి వెల్లె,
- మరికొందరు,,బేస్ క్యాంపు,, ఫైర్ వాచర్లు మంటలను ఆర్పె

**ఏటూరునాగారం క్రైం**

అడవులు అంటుకుని కాలుతున్నాయి, మేడారం సమీపంలోని బొడిగుట్ట అడవుల్లొ అంటుకుని కాలుతుండగా అడవులకు వెల్లిన పశులకాపరులు తెలపగా సెక్షన్ ఆఫీసర్ లింగయ్య బీటదీకారి సుభాస్ ఆద్వార్యంలొ బేష్ క్యాంపు సిబ్బంది, ఫైర్ వాచర్లు వెల్లారు, చిన్నచెట్లకొమ్మలను విరిసి వాటిసాయంతొ చుట్టుముటిన మంటలను ఆర్పడం మొదలుపెట్టగా ఉదయం నుంచి మద్యాహ్నం వరకు మంటలను సాహసించి ఆర్పగలిగారు 400 అడుగుల వెడల్పుతొ ఈమంటలు వ్యాపించి అవకాశం ఉండెను వీల్లు ఆర్పటంతొ తగ్గాయని తెలిపారు,,ఇదిలా ఉండగా పస్రా నుంచి తాడ్వాయికి మద్యలొ కొండపర్తి సమీప అడవుల్లొ కాలడం తెల్సుకుని పరుగు పరుగున వెల్లారు మంటలను ఆర్పె మ్యాగిన్ ద్వార పొగను నివారించగలిగారు, అడవుల్లొ మంటలు రావడం వేసవికాలం మార్చి నుంచి ప్రారంభం అవుతాయి అటవీ శాఖ సిబ్బంది మంటలను ఆర్పాలంటె ప్రాణాలకు తెగించడమె అవుతుంది సాహసించక పోతె అడవులు కాలడం పెరిగిచెట్లుకూడ అంటుకుని కాలిపెద్ద ఎత్తున నష్టపోయె అవకాశం ఉంటుంది

**తునికాకు కాంట్రాక్టర్లె తగుల బెట్టిస్తున్నారా,,,?**

అడవులు అంటుకుని మండు టకు కారణంతునికాకు కాంట్ర క్టర్లె కారణమని ఆరోపనలు వస్తున్నాయి,, వేసవికాలం మార్చిరావడమె ఆలస్యం తునికాకు ప్రూనింగు పనులు ప్రారంభం అవుతుంటాయి అడవుల్లొ తునికాకు చెట్లకొమ్మలను కొట్టించడం వంటిపనులు,,ఎండిన ఆకులను కాలబెట్టించడం వంటిపనులు చేయించడం కాంట్రాక్టర్లు పూనుకుంటున్నారు గ్రామానికి పదిమంది వంతున డబ్బులు ఇచ్చి ఈపనులు చేపిస్తున్నారు అందువలననె అడవులు తగలబడి కాలుతున్నాయి ,బారీమొత్తంలొ గత ఏడాది నష్టపోతున్నారు,మొత్తానికి అటవీశాఖ అధికారులు మంటలను ఆర్పి అడవులను కాపాడటం ప్రాణాలకు తెగించడమె అవుతుంది,







# సౌమ్యను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ సభ్యులు...

**చింతకాని,మార్చి13,(డీడీ9 వార్త):**

చింతకాని మండల సూర్య రిపోర్టర్ అలవాల వెంకట నరసయ్య కుమార్తె అలవాల సౌమ్యని వివాహ ప్రధాననికి ముస్తాబు చేస్తున్న సందర్భంలో చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు ఆశీర్వదించి దీవించారు,నిండు నూరేళ్లతో భగవంతుడు చల్లగా నూతన దంపతులను ఆశీర్వదించి వారి జీవితంలో అనేక విజయాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు టియుడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు గార్లపాటి రమేష్ సభ్యులు చావాఅరుణ్, పెరిక నందు,ఇంటి ప్రసాద్, మంద శివకృష్ణ,చిట్టూరి నరేష్, పోతగాని పుల్లారావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య పాల్గొన్నారు.








# శాస్త్రిపురంలో కల్తీ అల్లం–వెల్లుల్లి పేస్ట్ తయారీ బట్టబయలు

**రాజేంద్రనగర్, మార్చి 13 డిడి 9 వార్త**

అధికారులు ఎన్ని పటిష్ట చర్యలు చెపటినప్పటికి కల్తీ దందాలు జరుగుతూనే ఉన్నాయి.ఈ కల్తీ గాళ్ళు అధికారులకు సవాల్ విసురుతూ కుళ్ళిన పదార్థాలు ప్రమాదకరమైన రసనయాలను ఉపయోగించి పేద్ద మొత్తంలో అల్లం జింజర్ పేస్టును తయారు చేసి మార్కెట్లోకి వదులుతూ సొమ్ము చేసుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే రాజేంద్రనగర్ పరిధిలోని శాస్త్రిపురం ప్రాంతంలో కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న వ్యవహారం పోలీసుల దాడులతో బట్టబయలయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబా కాంటా ప్రాంతంలోని ఉన్న ఓ గోదాముపై దాడి నిర్వహించారు.ఈ దాడుల్లో అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీలో రసాయనాలు కలిపి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. నకిలీ పేస్ట్ తయారీకి ఉపయోగిస్తున్న యంత్రాలు, ప్యాకింగ్ సామగ్రి మరియు పెద్ద మొత్తంలో పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో అబ్దుల్ అలీమ్ (25),జసాని దిల్దార్ అలీ (46)లను నిందితులుగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1800 కిలోల అల్లం- వెల్లుల్లి పేస్ట్, జాన్థన్ గమ్ 2 కిలోలు, టైటానియం డయాక్సైడ్ 2 కిలోలు, సింథటిక్ ఫుడ్ కలర్,అలాగే 7 ప్యాకింగ్ యంత్రాలు, 3 గ్రైండింగ్ యంత్రాలు, 2 తూకం యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనపై మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




# అనునిత్యం ప్రజలకువిద్యుత్ సేవలు,,,!!

- రంగాపురం,వీరాపురం గ్రామాల్లో ట్రాన్స్ పార్మర్లుపర్పాట్లు,,!!
- గిరిజనుల గృహలకు విద్యుత్ సరఫరా,,,
- ప్రభుత్వలక్ష్యాన్ని నెరవేర్చడం విద్యుత్ అధికారులు సేవలు,,
- వేసవిలో విద్యుత్తుసమస్యను అధికమించుటకు,,,
- 25 కె వి ఎ ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు,,,

**ఏటూరునాగారం క్రైం**
**డిడి 9 వార్త మార్చి 13**



మండలంలోని రంగాపురం,,వీరాపురం గ్రామాల్లో విద్యుత్ సమస్యను అధికమించుటకు పటిష్టమైన పనులు అధికారులు చేపట్టారు ఇందులో బాగాంగా రంగాపురంలో ఓకటి,,వీరాపురంలో మరొకటి రెండువిద్యుత్తు ట్రాన్స ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలుపారు ప్రస్తుత వేసవిలో ఈగిరిజన గ్రామాలలో కరెంట్ సమస్య రాకుండా ఉండెందుకు గ్రామస్తులకు నిరంతరం సరఫరా చేసెందుకు అధికారులు పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లి వాల్లసూచనలు ఆదేశాలకు అనుగుణంగా ట్రాన్స ఫార్మర్లు ఏర్పాటుచేశారు ములుగు డి ఈ ఆదేశాల మేరకు ఈ ట్రాన్స ఫార్మర్లు ఏర్పాటు చేశారు ఈక్రమంలో ఈ రెండుగ్రామాల గిరిజనులు హర్షంవ్యక్తం చేస్తున్నారు,,ఇకమీదట మాకు కరెంట్ సమస్యలేకుండా అధికారులు ముందస్తుగా పనులుచేశారని తెలిపారు, ములుగు జిల్లాలోని చివరి ప్రాంతం అడవిగ్రామాలు వేసవిలో గాలిదుమారం వచ్చి కరెంట్ పోయెది ఇప్పుడు ఇట్రాన్స పార్మర్ల ఏర్పాటుతో ఎలాంటి సమస్య వచ్చినా విద్యుత్ అంతరాయం ఉండకుండా తుగువిధంగా ఈ ట్రాన్స ఫార్మర్లు సేవ్ చేస్తాయి ఈ కార్యక్రమం ఏ డి ఇ రాజేష్,, ఏ ఈ నవీన్ ,విద్యు త్తుసిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు,



# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్థాయి పెద్దపల్లి ఎమ్మెల్యే

**డిడి9వార్త / రామగుండం మర్చి 14:**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంబీ, గార్డెన్స్ మరియు డీసెంట్ ఫంక్షన్ హాల్లో ముస్లిం సోదరులకు,సోదరిమణులకు దావత్ ఇ ఇఫ్తార్ & తమ్ విందును ఏర్పాటుచేసి అనంతరం ముస్లిం సోదరులకు, సోదరిమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులు లోక కళ్యాణ అర్థం అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసం నుండి సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటారని అన్నారు నెలరోజుల ఉపవాస దీక్షలో అనేక సత్ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను స్థానిక ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నుగ్గిళ్ల మల్లయ్య, బిరుదు కృష్ణ మరియు వైస్ చైర్మన్లు మరియు మార్కెట్ చైర్మన్లు మరియు ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు ,సోదరిమనులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆంధ్ర సరిహద్దులో పోలీసు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన వైరా ఏసిపి

**బోనకల్,మార్చి13,(డీడీ9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలించినా పీడీఎస్ బియ్యాన్ని విక్రయించినా కఠిన చర్యలు తప్పవని వైరా ఏసీపీ ఎస్ సారంగపాణి హెచ్చరించారు.బోనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్రతెలంగాణ సరిహద్దు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆయన శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా, అమ్మినా వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి కొందరు ఇక్కడ బియ్యం సేకరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని పూర్తిగా అరికడతామన్నారు.ఆంధ్ర ప్రాంతం నుండి బోనకల్లు మీదుగా జరిగే ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకే ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అక్రమ రవాణాపై సమాచారం అందించిన ప్రజలకు తగిన పారితోషికం అందజేస్తామని, వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.వైరా సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయించినా, సేవించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

తెలంగాణ సరిహద్దులో భద్రత దృష్ట్యా శాశ్వత గదిని నిర్మించాలని, 24 గంటల పాటు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పొదిలి వెంకన్నకు ఏసీపీ సూచించారు. తొలుత




ఇసుక రవాణా చేసే వారు నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ డి.మధు, బోనకల్లు ఎస్సై పొదిలి వెంకన్న సిబ్బంది ఉన్నారు.